# ఇస్లాంలోని మహిళా హక్కులపై కొన్ని ప్రశ్నోత్తరాలు

[ **తెలుగు** – Telugu –تلغو ]

islamhouse.com

2012 - 1433

IslamHouse.com

# أسئلة وشبهات عن حقوق النساء في الإسلام

« باللغة تلغو »

موقع دار الإسلام

2012 - 1433

IslamHouse.com

# ఇస్లాంలోని మహిళా హక్కులపై కొన్ని ప్రశ్నోత్తరాలు

## 1. ముస్లిం మహిళల గురించి ఏమంటారు?

పెళ్ళికాని స్త్రీ అయినా లేక పెళ్ళైన స్త్రీ అయినా - ప్రతి స్త్రీకి కొన్ని స్వంత హక్కులు ఉంటాయని ఇస్లాం ధర్మం స్పష్టంగా ప్రకటిస్తున్నది. ఆమె స్వయంగా సంపద కలిగి ఉండవచ్చు, తన సంపదను మరియు సంపాదనను స్వయంగా పర్యవేక్షించుకోవచ్చు. వివాహ సమయంలో పెళ్ళికూతురికి తప్పకుండా పెళ్ళికొడుకు మహర్ అంటే వధుకట్నం చెల్లించుకోవాలి, దాని ఆమె తన స్వంత వాడకం కోసం ఉంచుకోవచ్చు. ఆమె తన తండ్రి పేరును పెళ్ళైన తర్వాత కూడా తన పేరుతో కొనసాగించవచ్చు. తండ్రి పేరు తొలగించి లేదా పుట్టిన వంశం పేరు తొలిగించి, భర్త పేరును లేదా భర్త వంశం పేరును తన పేరు ప్రక్కన తగిలించుకోనక్కర లేదు.

స్త్రీపురుషులిద్దరూ సముచితమైన మరియు హుందాగా కనబడేలా చూపే దుస్తులు ధరించటం ఉత్తమం; కొన్ని ముస్లిం దేశాలలో కనబడే మహిళా దుస్తుల సంప్రదాయాలు తరుచుగా అక్కడి లోకల్ ఆచారవ్యవహారాలను ప్రదర్శిస్తుంటాయి.

అంతేగాని అవి మాత్రమే ఇస్లామీయ దుస్తులు అనడానికి ఎలాంటి ఆధారాలు కనబడవు.

## 2. పరదా వెనకాల ఉంచి, ఇస్లాం ఎందుకు మహిళలను అణగద్రొక్కు తున్నారు?

సెక్యులర్ మీడియాలు తరుచుగా ఇస్లాం ధర్మంలోని మహిళల స్థానాన్నే లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తుంటాయి. ఇస్లామీయ చట్టం క్రింద మహిళలను అణగద్రొక్కుతున్నారనే దానికి హిజాబ్ / పరదా ఒక మంచి ఉదాహరణ అని అనేకమంది పేర్కొంటూ ఉంటారు. ఇస్లామీయ ధర్మంలో మహిళలు తప్పనిసరిగా హిజాబ్ లేదా పరదాను ఎందుకు ధరించాలనే దానిని పరిశోధించే ముందు, ఇస్లాంకు పూర్వం ప్రపంచంలో నివస్తున్న సమాజాలలోని మహిళల స్థానాన్ని గురించి ముందుగా మనం అధ్యయనం చేద్దాం.

1. **పూర్వం స్త్రీలను అణిచి వేసి, కేవలం తమ కోరికలు తీర్చే ఆటబొమ్మలుగా వాడుకునేవారు:**

   ప్రాచీన నాగరికతలు ఒక సామాన్య మనిషికి ఇవ్వవలసిన కనీస మర్యాద ఇవ్వటాన్ని కూడా నిరాకరించేంటంత తక్కువ స్థాయికి స్త్రీల స్థానాన్ని దిగజార్చాయి. దీనిని నిరూపించే ఋజువులు చరిత్రలో కోకొల్లలుగా పడి ఉన్నాయి. వాటిలో కొన్ని:

a) **బాబిలోనియస్ నాగరికత** (**ఆరంభం** 1792 B.C.): **బాబిలోనియా చట్టంలో స్త్రీలకు ఎలాంటి హక్కులు ఇవ్వకుండా వారి స్థానాన్ని పూర్తిగా దిగజార్చింది. వారి చట్టంలో ఒకవేళ ఎవరైనా పురుషుడు ఒక మహిళను హత్య చేస్తే, అతనికి మరణశిక్ష విధించే బదులు అతడి భార్యకు మరణశిక్ష విధించేవారు.**

b) **గ్రీక్ నాగరికత** (16th Century B.C.): **ప్రాచీన నాగరికతలన్నింటిలో అత్యంత ప్రఖ్యాతి చెందినది గ్రీకు నాగరికత. ఈ ప్రసిద్ధ వ్యవస్థ మహిళల హక్కులన్నింటినీ లాగేసుకుని, వారిని హీనంగా, నీచంగా చూసేది. గ్రీకు పౌరాణిక గాథలలో 'పండోరా' అనే ఒక 'కాల్పానిక మహిళ' మానవుల దురదృష్టానికి మూలకారణంగా పేర్కొనటం జరిగింది. స్త్రీలు తక్కువస్థాయి మానవులుగా మరియు పురుషుల కంటే దిగువస్థాయి వారుగా గ్రీకు నాగరికత పరిగణించింది. స్త్రీల పాతివ్రత్యం ఎంతో విలువైనది మరియు స్త్రీల స్థానం ఎంతో ఉన్నతమైనది అయినప్పటికీ, తర్వాత కాలంలో గ్రీకులు అహంభావానికి మరియు లైంగిక వక్రబుద్ధికి లోనయ్యారు. గ్రీకు సమాజంలోని అన్ని తరగతులలో వ్యభిచారం విచ్చల విడి అయ్యింది.**

c) రోమన్ నాగరికత (ఆరంభం 753 B.C.): రోమన్ నాగరికత దాని అత్యున్నత శిఖరానికి చేరుకున్న కాలంలో, అక్కడ తన భార్య ప్రాణాలు తీసే హక్కు పురుషుడికి ఉండేది. రోమన్లలో వ్యభిచారం మరియు దిగంబరత్వం సర్వ సాధారణ విషయమై పోయింది.

d) ఈజిప్ట్ నాగరికత (ఆరంభం3100 B.C.): మహిళలను దుశ్శకునాలుగా మరియు దయ్యాలుగా ఈజిప్ట్ ప్రజలు పరిగణించేవారు.

e) ఇస్లాం ధర్మానికి పూర్వం అరబ్బులు (610 C.E. వరకు): అరేబియా ప్రాంతంలో ఇస్లాం వ్యాపించక ముందు, అరబ్బులు మహిళలను నీచంగా చూసేవారు. తరుచుగా ఆడపిల్ల పుట్టినప్పుడు, ఆ పసికందును సజీవంగా పాతిపెట్టేవారు.

2. ఇస్లాం ధర్మం మహిళల స్థానాన్ని పైకెత్తింది, ఉద్ధరించింది. వారికి సమానత్వాన్ని ప్రసాదించింది. తమకు ప్రసాదించబడిన మానమర్యాదల్ని వారు కాపాడుకుంటారని ఆశిస్తున్నది.

ఆ కాలంలోని ఇతర సమాజాలకు భిన్నంగా మహిళల స్థాయిని ఇస్లాం ధర్మం ఉద్ధరించింది. 1400 సంవత్సరాలకు పూర్వమే వారికి వారి న్యాయమైన హక్కులను ఇచ్చింది.

స్త్రీలు తమకు ప్రసాదించిబడిన ఉన్నత స్థానం నుండి క్రిందికి దిగజారకుండా జాగ్రత్త పడతారని ఆశించింది. వారి మానమర్యాదలను కాపాడేలా స్త్రీపురుషులకు క్రింది జాగ్రత్తలు నిర్దేశించింది.

## పురుషుల హిజాబ్ / పరదా :

ప్రజలు సాధారణంగా మహిళలకు సంబంధించిన హిజాబ్ / పరదా గురించి మాత్రమే చర్చిస్తూ ఉంటారు. అయితే, దివ్యఖుర్ఆన్ లో అల్లాహ్ మహిళలకు సంబంధించిన హిజాబ్ / పరదా కంటే ముందు మొదట పురుషులకు నిర్దేశించబడిన హిజాబ్ / పరదా గురించి మొదట పేర్కొన్నాడు. దివ్యఖుర్ఆన్ లోని సూరహ్ అన్నూర్ లో ఇలా ఉంది:

"(ఓ ప్రవక్తా) ముస్లిం పురుషులు తమ చూపులను క్రిందికి ఉంచాలనీ, వారు తమ మర్మస్థానాలను కాపాడుకోవాలనీ, అది వారికొరకు పవిత్రమైనదనీ వారితో చెప్పు. వారు చేసేదంతా అల్లాహ్ కు తెలుసు." [ఖుర్ఆన్ 24:30]

ఒక వ్యక్తి చూపు ఒక మహిళపై పడగానే, ఒకవేళ అతని మనస్సులో ఏదైనా సిగ్గుమాలిన చెడు ఆలోచన వస్తే, వెంటనే అతడు తన చూపును క్రిందికి దించుకోవలెను. ఇంకోమాటలో, ఆకస్మాత్తుగా పడే చూపును వెంటనే

మరల్చుకోవాలి మరియు కావాలని మరలా ఆమె వైపు చూడకూడదు.

**స్త్రీల హిజాబ్ /పరదా:**

సూరహ్ అన్నూర్ లోని తర్వాతి వచనంలో ఇలా ఉంది:

"(ఓ ప్రవక్తా) ముస్లిం స్త్రీలు తమ చూపులను క్రిందికి ఉంచాలనీ, తమ మర్మస్థానాలను రక్షించుకోవాలనీ, బయటికి కనబడే వాటిని తప్ప – తమ అలంకరణను బహిర్గతం చేయరాదనీ, తమ వక్షస్థలాలపై ఓణీలు కప్పుకోవాలనీ, తమ భర్త లేక తమ తండ్రి లేక తమ మామగారు లేక తమ కొడుకులు లేక తమ సోదరులు లేక తమ సోదరుల కుమారులు లేక తమ అక్కాచెల్లెళ్ళ కొడుకులు లేక తమతో కలిసి మెలిసి ఉండే స్త్రీలు, లేక తమ బానిసలు లేక ఇతరత్రా ఉద్దేశాలు లేకుండా లోబడి ఉండే పురుష సేవకులు లేక స్త్రీల గుప్త విషయాల గురించి ఇంకా ఎరుగని బాలురు – వీళ్ళ ఎదుట తప్ప ఇతరుల ఎదుట తమ అలంకరణలను (అందచందాలను) కనబడనివ్వకూడదనీ, దాగి వున్న తమ అలంకరణ ఇతరులకు తెలిసిపోయేలా తమ కాళ్ళను నేలపై కొడుతూ నడవరాదని వారితో చెప్పు....." [ఖుర్ఆన్ 24:31]

మహిళల కొరకు నిర్దేశించబడిన పరదాలో ఆమె మొత్తం శరీరం వస్తుంది. అంటే ఆమె తన మొత్తం శరీరాన్ని కప్పుకోవాలి. కొందరు పండితులు ఆమె ముఖానికి మరియు మణికట్టు వరకు చేతులకు మినహాయింపు ఉందని అభిప్రాయపడినారు. అయితే, వాటిని కూడా కప్పుకోవడం ఉత్తమం. కొందరు పండితులు తప్పనిసరిగా ముఖం కూడా కప్పుకోవాలని అభిప్రాయపడినారు.

3. హిజాబ్ / పరదాకు సంబంధించిన ఆరు ముఖ్యవిషయాలు:

ఖుర్ఆన్ మరియు సున్నతుల ప్రకారం హిజాబ్ / పరదా పాటించడంలో ప్రాథమికంగా ఆరు విషయాలు గుర్తించుకోవాలి:

1. హిజాబ్/పరదాలో కప్పుకోవలసిన భాగాలు: మొట్టమొదటి విషయం - కప్పుకోవలసిన కనీస శరీర భాగాలు. పురుషుల మరియు స్త్రీల విషయంలో తప్పనిసరిగా కప్పుకోవలసిన శరీర భాగాలు భిన్నంగా ఉన్నాయి.

పురుషులు తప్పనిసరిగా కప్పుకోవలసిన శరీరభాగం – బొడ్డు నుండి మోకాలి వరకు. మహిళలు తప్పనిసరిగా కప్పుకోవలసిన శరీరభాగం – మొత్తం శరీరం – కొందరు పండితుల అభిప్రాయం ప్రకారం ముఖం మరియు చేతులు

మణికట్టు వరకు తప్ప. ఒకవేళ వారు తలిస్తే, వాటిని కూడా కప్పుకోవచ్చు. కొందరు పండితులు ముఖం మరియు చేతులు కూడా విధిగా కప్పుకోవలసిన హిజాబ్ / పరదా శరీరభాగాలలోనివే అని అభిప్రాయ పడుతున్నారు.

క్రింద పేర్కొనబడిన మిగిలిన ఐదు విషయాలలో పురుషులకు మరియు స్త్రీలకు ఎలాంటి తేడా లేదు. వాటిని ఇద్దరూ తప్పకుండా పాటించవలసిందే.

2. ధరించే దుస్తులు వదులుగా ఉండాలి: తమ శరీర ఆకారాన్ని బయటపెట్టే విధంగా బిగుతుగా ఉండరాదు.

3. ధరించే దుస్తులు లోపలి శరీరమంతా కనబడేటంత పారదర్శకంగా ఉండరాదు.

4. ధరించే దుస్తులు మరీ ఆకర్షణీయమైన రంగులలో, డిజైన్లలో ఎదుటి జాతిని తేలిగ్గా ఆకర్షించేటంత ఆకర్షణీయంగా ఉండరాదు.

5. ఎదుటి జాతి దుస్తులను పోలిన దుస్తులు ధరించరాదు. అంటే స్త్రీలు పురుషుల దుస్తులను, పురుషులు స్త్రీల దుస్తులను ధరించరాదు. ఈనాటి యువత ధరించే దుస్తుల వలన పరిశీలనగా చూస్తే తప్ప, ఆడమగలలో తేడా కనబడకుండా పోయింది.

6. ముస్లిమేతరుల దుస్తులను పోలిన దుస్తులు వారు ధరించకూడదు. అంటే ముస్లిమేతరులకు వారి ధార్మిక గుర్తింపునిచ్చే ప్రత్యేక దుస్తులను ముస్లింలు ధరించరాదు.

4. ఇతర విషయాలతో పాటు హిజాబ్ /పరదాలో నడవడిక మరియు ప్రవర్తన కూడా ఉంది

దుస్తుల గురించిన ఆరు విషయాలే కాకుండా హిజాబ్ / పరదాలో నైతిక ప్రవర్తన, నడవడిక, వ్యక్తిగత దృక్పథం మరియు సంకల్పం కూడా ఉన్నాయి. ఎవరైనా కేవలం దుస్తుల విషయంలో మాత్రమే హిజాబ్ / పరదా పాటిస్తే, అది పూర్తి హిజాబ్ / పరదా పాటించక, దానిని పరిమితం చేసినట్లే. దుస్తుల హిజాబ్ / పరదాతో పాటు చూపుల, ఆలోచనల, మనస్సుల, భావాల, సంకల్పాల హిజాబ్ / పరదా కూడా కలిసి ఉండాలి. అంతేగాక ఒక వ్యక్తి ఏ విధంగా నడవాలి, మాట్లాడాలి, ప్రవర్తించాలి మొదలైనవి కూడా స్త్రీపురుషుల హిజాబ్ / పరదాలో ఇమిడి ఉంది.

5. హిజాబ్ / పరదా అత్యాచారాలను నివారిస్తుంది

మహిళలపై హిజాబ్ / పరదా వ్యవస్థను అల్లాహ్ ఎందుకు నిర్దేశించాడనే దానికి సూరతుల్ అహ్‌జాబ్ యొక్క క్రింది వచనంలో జవాబు ఇవ్వబడింది:

"ఓ ప్రవక్తా! తమపై నుంచి తమ దుప్పట్లను (క్రిందికి) వ్రేలాడేలా కప్పుకోమని నీ భార్యలకు, నీ కుమార్తెలకు, విశ్వాసులైన స్త్రీలకు చెప్పు. తద్వారా వారు చాలా తొందరగా (మర్యాదస్తులుగా) గుర్తించబడి, వేధింపులకు గురికాకుండా ఉంటారు. అల్లాహ్ క్షమించేవాడూ, కనికరించే వాడూను." [Al-Qur'an 33:59]

అంటే పతివ్రతలుగా గుర్తించబడేందుకు, తద్వారా అత్యాచారాలకు గురికాకుండా ఉండేందుకు గాను హిజాబ్ అంటే పరదా మహిళలపై ఆదేశించబడిందని ఖుర్ఆన్ చెబుతున్నది.

6. ఇద్దరు కవల సోదరీమణుల ఉపమానం :

ఉదాహరణకు ఎంతో అందంగా ఉన్న ఇద్దరు సోదరీమణులు ఒక రోడ్డుపై నడిచి వెళ్ళుచున్నారు. ఇద్దరిలో ఒకామె ఇస్లామీయ పద్ధతిలో హిజాబ్ అంటే పరదా ధరించింది, రెండో ఆమె మిని స్కర్ట్ ధరించింది. వీధి చివరిలో ఒక పోకిరీ వెధవ అమ్మాయిలను వేధించే అవకాశం కోసం కాచుకుని ఉన్నాడు. వీరిద్దరిలో అతడు ఎవరి వెంటపడతాడు? హిజాబ్ అంటే పరదా ధరించి ఉన్న అమ్మాయినా లేక మినీ స్కర్ట్ ధరించిన అమ్మాయినా? ధరించటం వలన శరీరాన్ని దాచటం కంటే మరింత ఎక్కువగా బయట పెడుతున్న

దుస్తులు ఎదుటి మగవారిలో దుర్బుద్ధి పుట్టించి, ఆమె వెంటపడి వేధించేలా, ఆమెపై అత్యాచారం మరియు మానభంగం చేసేలా ప్రేరేపిస్తాయి. కాబట్టి, హిజాబ్ అంటే పరదా స్త్రీలను అత్యాచారం నుండి కాపాడుతుందనే ఖుర్ఆన్ వాక్కు నిజమైనదేనని ఋజువు అవుతున్నది.

7. మానభంగం చేసిన నేరస్థుడిని మరణశిక్ష విధించాలి :

మానభంగం చేసినట్లు ఋజువైన నేరస్థుడికి మరణశిక్ష విధించాలని ఇస్లామీయ షరిఅహ్ నిర్దేశిస్తున్నది. ఈ ఆధునిక కాలంలో అలాంటి దారుణ శిక్షలేమిటని ముస్లిమేతరులు ఆందోళన చెందవచ్చు. ఇస్లాం ధర్మం కనికరం లేనిదని, క్రూరమైందని మరియు అనాగరికమైందని అనేక మంది ఆరోపిస్తూ ఉంటారు. అనేక మంది ముస్లిమేతరులను ఈ ప్రశ్న అడగడం జరిగింది – ఉదాహరణకు, (అల్లాహ్ కాపాడుగాక), ఒకవేళ ఎవరైనా మీ భార్యను లేదా మీ తల్లిని లేదా మీ సోదరిని మానభంగం చేసారు మరియు మీరే ఆ కేసులో జడ్జిగా నియమించబడినారు. మానభంగం చేసిన నేరస్థుడు మీ ముందుకు తీసుకురాబడ్డాడు. మీరు అతడికి ఏ శిక్ష విధిస్తారు? దానికి వారందరూ, "మేము అతడికి మరణశిక్ష విధిస్తాము." అని జవాబిచ్చారు. కొంతమంది మరికొంచెం ముందుకు పోయి, "చనిపోయేవరకూ మేము అతడిని

హింసిస్తాము" అని ఆవేశంతో ఊగిపోతూ జవాబిచ్చారు. ఒకవేళ మీ భార్య లేక తల్లి లేక సోదరి మానభంగానికి గురైతే నేరస్థుడికి మరణశిక్ష విధించాలని మీరు కోరుకుంటున్నారే, మరి ఇంకొకరి భార్య లేదా తల్లి లేదా సోదరి మానభంగానికి గురైతే ఆ నేరస్థుడికి విధించబడే మరణశిక్ష దారుణమైంది, క్రూరమైంది మరియు అనాగరికమైందని మీరెలా అనగలుగుతున్నారు? ఎందుకీ డబుల్ స్టాండర్డ్స్ అంటే ద్వంద్వప్రమాణాలు?

8. మహిళల ఉద్ధరణ కోసం పాటుపడుతున్నామనే పాశ్చాత్య సమాజాల అబద్ధపు దావాలు

మహిళా స్వేచ్ఛ గురించి పాశ్చాత్యులు పలుకుతున్న పలుకులు ఆమె శారీరక అందచందాలను కొల్లగొట్టే, ఆమె ఆత్మగౌరవాన్ని దిగజార్చే, ఆమె మానమర్యాదలను నామరూపాలు లేకుండా నాశనం చేసే మారురూప మాయ తప్ప మరేమీ కాదు. మహిళలను ఉద్ధరించామని పాశ్చాత్య సమాజం దావా చేస్తున్నది. వాస్తవానికి పాశ్చాత్య సమాజం తమ దావాకు విరుద్ధంగా మహిళల స్థానాన్ని రంగురంగుల ఆర్ట్ మరియు కల్చర్ తెరను అడ్డంగా పెట్టుకుని విలాస పురుషుల, లైంగిక వ్యాపారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మార్చి వారిని వేశ్యల, ఉంపుడుగత్తెల మరియు సమాజ సీతాకోక చిలుకల నీచ స్థాయికి దిగజార్చింది.

9. అమెరికా అత్యంత ఎక్కువ మానభంగ నేరాల సంఖ్య కలిగి ఉన్నది:

అమెరికా ప్రపంచంలోని అత్యాధునిక దేశాలలో ఒకటి. అయితే ఆశ్చర్యకరంగా అది ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ఎక్కువగా అత్యధిక మానభంగాల రేటు కలిగి ఉంది. FBI రిపోర్టు ప్రకారం, కేవలం అమెరికాలోనే 1990లో ప్రతి రోజు సగటున 1756 రేప్ కేసులు నమోదు అయినాయి. మరో రిపోర్టులో ప్రతిరోజు దాదాపు 1900 రేప్ కేసులు అమెరికాలో జరిగినట్లు నమోదు అయింది. సంవత్సరం పేర్కొనబడలేదు. బహుశా అది 1992 లేదా 1993 కావచ్చు. తర్వాత సంవత్సరాలలో అమెరికన్లు మరింత ధైర్యవంతులై, రేప్ కేసులు మరింతగా పెరిగే అవకాశం కనబడుతున్నది.

ఒకవేళ అమెరికాలో ఇస్లామీయ షరిఅహ్ ఆచరణలో పెట్టబడిందని అనుకుందాం. ఎవరైనా వ్యక్తి చూపు పరస్త్రీ పై పడగానే, ఒకవేళ అతని మనస్సులో ఏదైనా చెడు ఆలోచన వస్తే, వెంటనే అతడు తన చూపు క్రిందికి దించుకుంటాడు. ప్రతి మహిళ హిజాబ్ అంటే పరదా ధరిస్తుంది. ఇంతగా ముందు జాగ్రతలు తీసుకున్న తర్వాత కూడా ఒకవేళ ఎవరైనా వ్యక్తి మానభంగం చేస్తే, అతడికి మరణశిక్ష విధించబడుతుంది. మరి ఇలాంటి స్థితిలో, అమెరికాలో

మానభంగాల సంఖ్య పెరుగుతుందా, హెచ్చుతగ్గులు లేకుండా అలాగే నిలకడగా ఉంటుందా లేక తగ్గుతుందా? సహజంగానే అది తగ్గిపోతుంది. అంటే ఇస్లామీయ షరిఅహ్ మంచి ఫలితాల్ని సాధిస్తుంది.

10. ఇస్లామీయ షరిఅహ్ చట్టాన్ని ఆచరణలో పెడితే, రేప్ కేసుల సంఖ్య, క్రైమ్ రేటు తగ్గిపోతుంది.

సహజంగానే, ఇస్లామీయ షరిఅహ్ ధర్మ చట్టం ఆచరణలో పెట్టగానే మంచి ఫలితాలు రావటం తప్పని సరి. ఒకవేళ ప్రపంచంలోని ఏ దేశంలో నైనా – అమెరికా, యూరోపు, రష్యా, చైనా, జపాన్, ఆఫ్రికా, ఆస్ట్రేలియాలలో ఏ దేశంలోనైనా - ఇస్లామీయ షరిఅహ్ ధర్మ చట్టం ఆచరణలో పెట్టగానే, సమాజం తేలిగ్గా ఊపిరి పీల్చుకోవచ్చు. హిజాబ్ / పరదా స్త్రీలను పాశ్చాత్య సమాజాల వలే నీచ స్థాయికి దిగజార్చదు. అది మహిళలకు రక్షణ కల్పిస్తుంది మరియు వారిని ఉద్ధరిస్తుంది మరియు ఆమె పాతివ్రత్యాన్ని మరియు శీలాన్ని కాపాడుతుంది.

## 3. ఎందుకు ఇద్దరు స్త్రీల సాక్ష్యం ఒక పురుషుని సాక్ష్యంతో సమానం ?

ఎల్లప్పుడూ ఇద్దరు స్త్రీల సాక్ష్యం ఒక పురుషుని సాక్ష్యానికి సమానం అవుతుందనే మాట నిజం కాదు. కేవలం కొన్ని నిర్దిష్ట

కేసులలో మాత్రమే అది నిజం. ఖుర్ఆన్ లో పురుషుల లేదా స్త్రీలలో ఏ ఒక్కరినో మాత్రమే నిర్దిష్టంగా పేర్కొనకుండా సాక్షుల గురించి ప్రస్తావించబడిన వచనాలు ఐదున్నాయి. ఖుర్ఆన్ లో ఇద్దరు స్త్రీల సాక్ష్యం ఒక పురుషుడి సాక్ష్యానికి సమానమని తెలిపే వచనం కేవలం ఒక్కటే ఉంది. ఇది ఖుర్ఆన్ లోని రెండవ అధ్యాయమైన సూరతుల్ బఖరహ్ లోని 282వచనం. ఖుర్ఆన్ లోని అతి పొడుగైన వచనం ఇది. ఆర్థిక లావాదేవీల గురించి తెలుపుతున్నది. ఇదిలా తెలుపుతున్నది:

"ఓ విశ్వాసులారా ! మీరు పరస్పరం ఒక నిర్ణీత కాలం కొరకు అప్పు తీసుకున్నప్పుడు దానిని వ్రాసి పెట్టుకోండి. మరియు మీలో పత్రం వ్రాసేవాడు న్యాయంగా వ్రాయాలి, మరియు వ్రాసేవాడు నిరాకరించకుండా అల్లాహ్ నేర్పినట్లు వ్రాయాలి. ఋణగ్రహిత అల్లాహ్ కు భయపడి, నిర్ణీత షరతులను తగ్గించకుండా చెప్పి వ్రాయించాలి. ఋణగ్రహీత అల్పజ్ఞాని లేక సామర్థ్యం లేనివాడు లేక బలహీనుడు మరియు తాను చెప్పి వ్రాయించలేని వాడైతే, అతను సంరక్షకుడు న్యాయంగా వ్రాయించాలి. మరియు మీలో ఇద్దరు మగవారిని సాక్ష్యమివ్వటానికి సాక్షులుగా ఉంచుకోండి. ఇద్దరు పురుషులు దొరకని పక్షమున ఒక పురుషుడు మరియు మీకు సమ్మతమైన ఇద్దరు స్త్రీలను సాక్షులుగా తీసుకోండి.

(ఎందుకంటే) వారిలో ఒకామె మరచి పోతే, రెండవ స్త్రీ ఆమెకు జ్ఞాపకం చేయించవచ్చు." [దివ్యఖుర్ఆన్ 2:282]

ఖుర్ఆన్ లోని ఈ వచనం కేవలం ఆర్థిక లావాదేవీల గురించే ఉంది. అలాంటి లావాదేవీలలో ఇరుపక్షాలు వ్రాతపూర్వకమైన అగ్రిమెంటు చేసుకుని, ఇద్దరు సాక్షులను తీసుకోవాలి. సాధ్యమైతే ఆ ఇద్దరు సాక్షులుగా పురుషులనే తీసుకోవాలి. ఒకవేళ సాక్షులుగా ఇద్దరు పురుషులు దొరకకపోతే, ఒక పురుషుడిని మరియు ఇద్దరు మహిళలను తీసుకుంటే చాలు.

ఉదాహరణకు, తనకొచ్చిన వ్యాధికి ఆపరేషన్ చేయించుకోవాలని కోరుకుంటున్నట్లు భావిద్దాం. ఆపరేషన్ ధృవీకరణ కొరకు అతడు కనీసం ఇద్దరు యోగ్యులైన సర్జన్లనైనా సంప్రదిస్తాడు. ఒకవేళ అతడికి ఇద్దరు సర్జన్లు లభించకపోతే, ఒక సర్జన్ మరియు ఇద్దరు మామూలు జనరల్ ప్రాక్టీషనర్ల ధృవీకరణ కోసమైనా ప్రయత్నిస్తాడు. ఆపరేషన్ ఎంత సీరియస్ దైతే అతడు అంత తీవ్రంగా స్పెషలిష్టు సర్జన్లను సంప్రదించడానికి ప్రయత్నిస్తాడు.

అలాగే ఆర్థిక లావాదేవీల విషయంలో కూడా ఇద్దరు పురుషుల సాక్ష్యం ఉత్తమం. కుటుంబ పోషణ బాధ్యత పురుషులదేనని ఇస్లాం భావిస్తున్నది. కాబట్టి కుటుంబ ఆర్థిక లావాదేవీల బాధ్యత పురుషులపై ఉండటం వలన మహిళల కంటే బాగా

వారికి ఆర్థిక లావాదేవీలు అర్థమవుతాయి. ఇక సాక్ష్యం కొరకు ఒక పురుషుడు మరియు ఇద్దరు మహిళలు చాలు అనే రెండో అభిప్రాయానికి వస్తే, ఒకవేళ ఒక మహిళ పొరబడితే, రెండో మహిళ ఆమెను సరిదిద్దే అవకాశం ఉంటుంది. ఖుర్ఆన్ లో 'తాజిల్' అనే పదంతో ఇది సూచించబడింది. తాజిల్ అంటే 'కంగారుపడుట' లేదా 'భ్రమపడుట, పొరబడుట'. అనేకమంది దీనిని 'మరిచిపోవుట' అని తప్పుగా అనువదించారు. కాబట్టి, కేవలం ఆర్థిక లావాదేవీల విషయంలో మాత్రమే ఇద్దరు మహిళా సాక్షులు ఒక పురుష సాక్షునికి సమానమని చెప్పటం జరిగింది.

ఏదేమైనప్పటికీ, హత్య కేసు గురించిన సాక్ష్యంపై స్త్రీస్వభావం ప్రభావం చూపుతుందని కొందరు పండితులు అభిప్రాయపడుతున్నారు. అలాంటి భయంకర పరిస్థితులలో పురుషులతో పోలిస్తే, స్త్రీలు ఎక్కువగా భయకంపితులవుతారు. తమ భావావేశ ఉద్విగ్న పరిస్థితి వలన వారు కంగారు పడి అయోమయానికి గురి కావచ్చు. కాబట్టి హత్య కేసులలో కూడా ఇద్దరు మహిళా సాక్షులు ఒక పురుష సాక్షునికి సమానంగా పరిగణించాలని కొందరు ఇస్లామీయ న్యాయవేత్తల అభిప్రాయం. స్త్రీపురుషుల ప్రస్తావన లేకుండా సాక్షుల గురించి ప్రస్తావించబడిన వచనాలు ఖుర్ఆన్ లో ఐదు ఉన్నాయి: అవి,

1. వీలునామా తయారుచేసేటప్పుడు, ఇద్దరు నిజాయితీపరులు సాక్షులుగా ఉండవలసి ఉంది.

   ఖుర్ఆన్ లోని 5వ అధ్యాయం అయిన సూరతుల్ మాయిదహ్ లోని 106వ వచనంలో ఇలా ఉన్నది: "ఓ విశ్వాసులారా! మీలో ఎవరికైనా మరణ సమయం ఆసన్నమైతే, మీరు వీలునామా వ్రాసేటప్పుడు మీలో న్యాయవర్తులైన ఇద్దరు వ్యక్తులను సాక్షులుగా తీసుకోండి." [దివ్యఖుర్ఆన్ 5:106]

2. తలాఖ్ అంటే విడాకులు ఇచ్చే సమయంలో కూడా ఇద్దరు సాక్షుల అవసరం ఉంది.

   "ఇక వారి నిర్ణీత గడువు ముగిసినప్పుడు, వారిని ధర్మప్రకారంగా (వివాహబంధంలో) ఉంచుకోండి, లేదా ధర్మ ప్రకారంగా వారికి విడిచి పెట్టండి (విడాకులు ఇవ్వండి). మరియు మీలో న్యాయవంతులైన ఇద్దరు వ్యక్తులను సాక్షులుగా పెట్టుకోండి". (ఖుర్ఆన్ 65:2)

3. ఒక పతివ్రతపై వేయబడిన అపనిందలు నిరూపించేందుకు నలుగురు వ్యక్తుల సాక్ష్యం అవసరం:

   "మరియు ఎవరైనా శీలవతిపై అపనిందమోపిన తర్వాత నలుగురు సాక్షులను తీసుకొని రాలేరో, వారికి ఎనభై

కొరడా దెబ్బలు కొట్టండి మరియు వారి సాక్ష్యాన్ని ఎన్నటికీ ఆమోదించకండి.” [ఖుర్ఆన్ 24:4]

4. ఇద్దరు మహిళల సాక్ష్యం ఒక పురుషుడి సాక్ష్యానికి సమానమనే నియమం అన్ని సందర్భాలకూ వర్తిస్తుందని అభిప్రాయపడే కొందరు పండితులు కూడా ఉన్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు ఎందుకంటే దివ్యఖుర్ఆన్ లోని 24వ అధ్యాయమైన సూరతున్నూర్ లోని 6వ వచనం స్పష్టంగా ఒక మహిళా సాక్షి ఒక పురుష సాక్షికి సమానమని పేర్కొన్నది:

"మరియు ఎవరైతే తమ భార్యల మీద అపనింద మోపి, దానికి తాము స్వయమే తప్ప ఇతరులను సాక్షులుగా తేలేరో, వారు తమంతట తామే నాలుగు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేసి సాక్ష్యమిస్తూ, నిశ్చయంగా తాను సత్యం పలుకుతున్నానని అనాలి. అయిదవ సారి ఒకవేళ తాను అసత్యం పలుకుతున్నట్లయితే, నిశ్చయంగా అల్లాహ్ ఆగ్రహం తన మీద విరుచుకు పడుగాక అని అనాలి. ఇక ఆమె శిక్షను తప్పించుకోవటానికి నాలుగు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేస్తూ నిశ్చయంగా అతడు అబద్ధం చెబుతున్నాడని అనాలి. ఐదవసారి ఒకవేళ అతడు సత్యవంతుడే అయితే నిశ్చయంగా తన మీద అల్లాహ్

ఆగ్రహం విరుచుకు పడుగాక అనాలి." [దివ్యఖుర్ఆన్ 24:6]

5. కొన్ని సందర్భాలలో ఒక్క మహిళా సాక్ష్యమే సరిపోతుందని హజ్రత్ ఆయెషా రదియల్లాహు అన్హా ఉల్లేఖించారు:

నెలవంక ప్రకటన కొరకు ఎవరైనా ఒక మహిళ సాక్ష్యం ఇచ్చినా చాలని అనేక మంది ధర్మవేత్తలు అంగీకరించారు. ఒక్కసారి ఆలోచించండి – ఇస్లామీయ మూలస్థంభాలలో ఒకటైన రమదాన్ నెల ఉపవాసాలు ఆరంభించేందుకు స్త్రీపురుషుల ముస్లిం సమాజం మొత్తం ఆమె సాక్ష్యాన్ని అంగీకరిస్తున్నది మరియు ఆమోదిస్తున్నది! రమదాన్ నెలారంభ నెలవంక విషయంలో ఒక సాక్ష్యం చాలని, రమదాన్ నెల ముగింపు (షవ్వాల్ నెల) నెలవంక విషయంలో ఇద్దరు సాక్షులు అవసరమని కొందరు పండితుల అభిప్రాయం. ఆ ఇద్దరు సాక్షులు స్త్రీలైనా కావచ్చు లేదా పురుషులైనా కావచ్చు – అందులో ఎలాంటి భేదం లేదు.

6. కొన్ని సందర్భాలలో కేవలం మహిళా సాక్షి మాత్రమే అవసరమవుతుంది, అక్కడ పురుషుడి సాక్ష్యం

స్వీకరించబడదు. ఉదాహరణకు, స్త్రీల సమస్యల విషయంలో అంటే ఎవరైనా మహిళ మృతదేహానికి గుసుల్ ఇవ్వబడిన సాక్ష్యం విషయంలో కేవలం మహిళల సాక్ష్యం మాత్రమే ఆమోదించబడుతుంది.

ఆర్థిక లావాదేవీల విషయాలలో ఇద్దరు స్త్రీల సాక్ష్యం ఒక పురుషుని సాక్ష్యానికి సమానం అనే స్త్రీపురుష సాక్ష్యాల మధ్య తేడా వెనుక ఉన్న కారణం ఇస్లాం ధర్మంలో స్త్రీపురుష లింగాల మధ్య విభేదం, వ్యత్యాసం ఉండటం కాదు. అయితే దానికి కారణం - కేవలం స్త్రీపురుషుల విభిన్న స్వభావాలు మరియు సమాజంలో ఇస్లాం ధర్మం వారికిచ్చిన విభిన్న పాత్రలు, బాధ్యతలు మాత్రమే.

4. **ఇస్లామీయ ధర్మశాస్త్రం ప్రకారం, ముస్లిం మహిళల వారసత్వ భాగం పురుషుల వారసత్వ భాగంలో సగం మాత్రమే ఎందుకు ఉంది ?**

అసలు వారసుల మధ్య వారసత్వ సంపద పంపకం విషయంలో దివ్యఖుర్ఆన్ నిర్దిష్టమైన మరియు సవివరమైన మార్గదర్శకత్వాన్ని కలిగి ఉంది.

దివ్యఖుర్ఆన్ లోని వారసత్వానికి సంబంధించిన ఆదేశాలు క్రింది వచనాలలో ఉన్నాయి:

* 2వ అధ్యాయం సూరహ్ అల్ బఖరహ్, 180వ వచనం 2:180

* 2వ అధ్యాయం సూరహ్ అల్ బఖరహ్, 240వ వచనం 2:240

* 4వ అధ్యాయం సూరతున్నిసా, 7 నుండి 9వ వచనం వరకు 4:7-9

* 4వ అధ్యాయం సూరతున్నిసా 19వ వచనం, 4:19

* 4వ అధ్యాయం సూరతున్నిసా 33వ వచనం, 4:33 మరియు

* 5వ అధ్యాయం సూరతుల్ మాయిదహ్ 106 నుండి 108వ వచనం వరకు, 5:106-108.

దగ్గరి బంధువుల మధ్య జరగవలసిన పంపకాన్ని చాలా స్పష్టంగా, వివరంగా తెలిపే ఖుర్ఆన్ వచనాలు మూడున్నాయి, అవి 4వ అధ్యాయమైన సూరతున్నిసాలోని 11, 12 మరియు 176వ వచనాలు. ఈ మూడు వచనాలు తెలుగు భావానువాదం ఇలా ఉన్నది:

"మీ సంతాన వారసత్వాన్ని గురించి అల్లాహ్ మీకు ఈ విధంగా ఆదేశిస్తున్నాడు: ఒక పురుషుని (భాగం) ఇద్దరు స్త్రీల భాగాలకు సమానంగా ఉండాలి. ఒకవేళ ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ ఆడ బిడ్డలు మాత్రమే ఉంటే, వారికి విడిచిన ఆస్తిలో మూడింట రెండు భాగాలు ఉంటాయి. మరియు ఒకవేళ ఒకే ఆడపిల్ల ఉంటే అర్ధభాగానికి ఆమె హక్కుదారురాలు. మరియు (మృతుడు) సంతానం కలవాడైతే, అతని తల్లిదండ్రులలో ప్రతి ఒక్కరికీ విడిచిన ఆస్తిలో ఆరోభాగం లభిస్తుంది. ఒకవేళ అతనికి సంతానం లేకుంటే, అతని తల్లిదండ్రులు మాత్రమే వారసురాలుగా ఉంటే, అప్పుడు తల్లికి మూడో భాగం. మృతునికి సోదరసోదరీమణులు ఉంటే తల్లికి ఆరోభాగం. (ఈ పంపకమంతా) మృతుని అప్పులు తీర్చి, అతని వీలునామాపై అమలు జరిపిన తరువాతనే జరగాలి. తల్లిదండ్రులు మరియు మీ సంతానంలో ప్రయోజనం రీత్యా మీకు ఎవరు ఎక్కువ సన్నిహితులో, మీకు తెలియదు. ఇది అల్లాహ్ నియమించిన విధానం. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు. మహావివేకవంతుడు.

మరియు మీ భార్యలకు సంతానం లేనిపక్షంలో, వారు విడిచిపోయిన దానిలో మీకు అర్ధభాగం. కాని ఒకవేళ వారికి సంతానం ఉంటే, వారు విడిచిపోయిన దానిలో నాలుగో భాగం మీది. (ఇదంతా) వారు వ్రాసిపోయిన వీలునామాపై అమలు జరిపి, వారి అప్పులు తీర్చిన తరువాత. మరియు మీకు సంతానం లేని పక్షంలో మీరు విడిచిపోయిన దానిలో వారికి (మీ భార్యలకు) నాలుగో భాగం. కాని ఒకవేళ మీకు సంతానం ఉంటే, మీరు విడిచిన దానిలో వారికి ఎనిమిదో భాగం. ఇదంతా మీరు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి, మీ అప్పులు తీర్చిన తరువాత. మరియు ఒకవేళ మరణించిన పురుషుడు లేక స్త్రీ కలాల అయి (తండ్రి, కొడుకు లేక మనుమడు లేకుండా) ఒక సోదరుడు మరియు ఒక సోదరి మాత్రమే ఉంటే, వారిలో ప్రతి ఒక్కరికీ ఆరో భాగం. కాని ఒకవేళ వారు (సోదర సోదరీమణులు) ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే, వారంతా మూడో భాగానికి వారసులవుతారు. ఇదంతా మృతుడు వ్రాసిన వీలునామాపై అమలు జరిగి అప్పులు తీర్చిన తరువాత, ఎవ్వరికీ నష్టం కలుగజేయకుండా జరగాలి. ఇది అల్లాహ్ నుండి వచ్చిన ఆదేశం. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, సహనశీలుడు (శాంతస్వభావువడు)." [దివ్యఖుర్ఆన్ 4:11-12]

"వారు నిన్ను, (కలాలను) గురించి ధార్మిక శాసనం (ఫత్వా) అడుగుతున్నారు. అల్లాహ్ మీకు, కలాలను గురించి ఈ విధంగా ధార్మిక శాసనం ఇస్తున్నాడని చెప్పు: “ఒక పురుషుడు మరణించి, అతనికి సంతానం లేకుండా ఒక సోదరి మాత్రమే ఉంటే, అతడు విడిచిన ఆస్తిలో ఆమెకు సగం వాటా లభిస్తుంది. పిల్లలు లేక చనిపోయిన సోదరి మొత్తం ఆస్తికి, అతడు (ఆమె నిజ సోదరుడు) వారసుడవుతాడు. అతనికి (మృతునికి) ఇద్దరు సోదరీమణులు ఉంటే, వారిద్దరికీ అతడు వదలిన ఆస్తిలో మూడింట రెండు వంతుల భాగం లభిస్తుంది. ఒకవేళ సోదర సోదరీమణులు (అనేకులుంటే) ప్రతి పురుషునికి ఇద్దరు స్త్రీల భాగానికి సమానంగా వాటా లభిస్తుంది. మీరు దారి తప్పకుండా ఉండటానికి అల్లాహ్ మీకు అంతా స్పష్టంగా తెలుపుతున్నాడు. మరియు అల్లాహ్ కు ప్రతి విషయం గురించి బాగా తెలుసు.” [దివ్యఖుర్ఆన్ 4:176]

తరుచుగా, స్త్రీలకు తమ పురుష కుటుంబ సభ్యులకు లభించే వారసత్వ సంపదలో సగభాగం మాత్రమే లభిస్తుంది. కానీ అన్నివేళలా అలా జరగదు. ఒకవేళ మృతుడికి సంతానం మరియు తల్లిదండ్రులు లేకపోతే, అతని తల్లి గర్భాన్నే పుట్టిన

స్వంత సోదరుడికి మరియు సోదరికి అతని సంపదలో నుండి సరిసమానంగా ఒక్కొక్కరికి ఆరో వంతు లభిస్తుంది. ఒకవేళ మృతుడికి సంతానం ఉంటే, అతని ఇద్దరు తల్లిదండ్రులకు సరిసమానంగా చెరో ఆరో వంతు సంపద లభిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో పురుషుల కంటే రెట్టింపు భాగం వారసత్వ సంపదలో నుండి స్త్రీలకు ఇవ్వబడుతుంది. ఒకవేళ చనిపోయినది స్త్రీ అయి ఉండి, ఆమెకు సంతానం, సోదరసోదరీమణులు లేకుండా, కేవలం ఆమె భర్త మరియు ఆమె తల్లిదండ్రులు మాత్రమే మిగిలి ఉంటే భర్తకు ఆమె సంపదలో నుండి సగభాగం లభిస్తుంది. ఆమె తల్లికి మూడో వంతు మరియు ఆమె తండ్రికి ఆరో వంతు సంపద లభిస్తుంది. ఈ ప్రత్యేక కేసులో, ఆమె తండ్రి కంటే ఆమె తల్లికి రెట్టింపు వారసత్వ సంపద లభిస్తుంది. సాధారణంగా అనేక సందర్భాలలో వారసత్వంగా పురుషునికి లభించే సంపదలో సగభాగం మాత్రమే స్త్రీలకు లభిస్తుంది అనేది నిజమే. ఉదాహరణకు, క్రింది సందర్భాలలో:

1. వారసత్వ సంపదలో కుమారుడికి రెండు వంతుల సంపద లభిస్తే, కుమార్తెకు దానిలో సగం అంటే ఒక వంతు మాత్రమే లభిస్తుంది.

2. దంపతులలో ఒకరు చనిపోయినపుడు, ఒకవేళ వారికి సంతానం ఉంటే, భార్యకు 1/8 వ వంతు లభిస్తుంది మరియు భర్తకు 1/4వ వంతు లభిస్తుంది.

3. దంపతులలో ఒకరు చనిపోయినపుడు, ఒకవేళ వారికి సంతానం లేకపోతే, భార్యకు 1/4వ వంతు లభిస్తుంది మరియు భర్తకు ½ లభిస్తుంది.

4. ఒకవేళ మృతుడికి సంతానం గానీ, లేక తల్లిదండ్రులు గానీ లేకపోతే, అతని లేక ఆమె స్వంత సోదరికి తన స్వంత సోదరుడికి లభించే దానిలో సగభాగం లభిస్తుంది.

5. ఇస్లాం ధర్మంలో స్త్రీలపై ఎలాంటి ఆర్థిక భారం లేదు. ఆర్థిక బాధ్యతలన్నీ పురుషుడి పైనే మోపబడినాయి. పెళ్ళికి ముందు ఆమె వసతి, పోషణ, దుస్తులు మరియు ఇతర ఖర్చులు పూర్తి చేయవలసిన బాధ్యత ఆమె తండ్రిపై లేదా సోదరుడిపై ఉంటుంది. పెళ్ళి తర్వాత ఆ బాధ్యత భర్తపై లేదా కుమారుడిపై

బదిలీ అవుతుంది. తన కుటుంబ ఆర్థిక అవసరాలు పూర్తి చేసే బాధ్యతను ఇస్లాం ధర్మం పురుషుడిపై ఉంచుతున్నది. మరి ఆ బాధ్యతలను పూర్తి చేసేందుకు వారసత్వ సంపదలో అతడికి రెట్టింపు వాటా ఇవ్వబడింది. ఉదాహరణకు, ఒకవేళ ఎవరైనా దంపతులు తమ ఏకైక కుమారుడు మరియు కుమార్తె కోసం 150,000 రూపాయల డబ్బు వదిలి చనిపోతే, వారి కుమారుడికి 100,000 రూపాయలు మరియు కుమార్తెకు 50,000 రూపాయలు వారసత్వంగా లభిస్తాయి. లభించిన సంపదలో నుండి తనపై నున్న కుటుంబ ఆర్థిక బాధ్యతలను పూర్తి చేసేందుకు కుమారుడు దాదాపు 80,000 ఖర్చు పెట్టేస్తే, ఇక అతడి స్వంతానికి మిగిలేది చాలా తక్కువ శాతం మాత్రమే అంటే దాదాపు 20,000 రూపాయలు మాత్రమే. మరోవైపు, 50,000 రూపాయలు పొందిన కుమార్తెకు ఆ కుటుంబంపై ఒక్క పైసా అయినా ఖర్చు పెట్టవలసిన పని లేదు. మొత్తం ఆ ధనాన్నంతా ఆమె తన స్వంతం కోసం ఉంచుకోవచ్చు. మరి 100,000 పొంది, దానిలో నుండి దాదాపు 80,000 ఖర్చు పెట్టే బాధ్యత కలిగి ఉండటాన్ని మీరు కోరుకుంటారా లేక 50,000 పొంది, ఆ మొత్తం తన స్వంతం కొరకు ఉంచుకునే అవకాశాన్ని మీరు కోరుకుంటారా ?